# సంఘ నిర్వహణ యొక్క లేఖనానుసారమైన దృక్పథం

సంఘ నాయకత్వాన్ని గూర్చి చదవడానికి సంఘ నిర్వహణ యొక్క గ్రహింపు అవసరమై యుంటుంది. క్రొత్త నిబంధన ప్రకారము ప్రభువు యొక్క సంఘము ఎలా నిర్వహింపబడాలి? యూనివర్సల్ బిషప్పు యొద్ద అంతమయ్యేలా అంచలంచలుగా ఎదిగే అధికార విధానం దానికి ఉండవలెనా? డయోసిసులను అదుపులో ఉంచుకొనే బిషప్పులు ఉండవలెనా? సినడ్స్‌లోగాని సమావేశాల్లోగాని కేంద్రీకృతమైన అధికారం ఉండవలెనా? స్థానిక సంఘాలు జాతీయ, లేక అంతర్జాతీయ సంస్థలతో కలుపబడవలెనా లేక అవి సొంతగానే పరిపాలించుకొనవలెనా? స్థానిక సంఘానికి సువార్తికుడు యిన్‌చార్జిగా ఉండాలా? సంఘ నిర్వహణకు ఎన్ని సిద్ధాంతాలున్నాయో అన్ని వేర్వేరైన మత గుంపులు క్రీస్తును వెంబడించుతున్నట్టు చెప్పుకొంటునే ఉన్నాయ్.

క్రొత్త నిబంధన సంఘంగా ఉండడానికి మనం కట్టుబడియున్నందున, క్రొత్త నిబంధన సంఘం ఎలా నిర్వహింపబడిందో, దాని నాయకులెవరో, వారేమి చేశారో మనం తెలిసి కోవలసియుంది.

## ప్రాథమిక నిర్వహణ

మొదట, సంఘంయొక్క ప్రాథమిక నిర్వహణను గూర్చి మనం ఆలోచింప వలసియుంది. "ప్రాథమిక" అంటే, "బేసిక్" లేదా "ఫండమెంటల్" అని మన అర్థం – ప్రభువు యొక్క జనులకు అది వర్తించినప్పుడు, సంఘ నిర్వాహణ అనేది సార్వత్రికానికి, స్థానికానికి "సంఘం" అనే పదం వర్తిస్తుంది.

### "సంఘం" అనే పదానికి అర్థమేమి?

"సంఘం" అనేదానికి గ్రీకు పదం *ekklesia.* అది, *ek* అంటే "లో, నుండి," మరియు *kaleo,* అంటే, "పిలుచుట," ఆ విధంగా సంఘం అనేది తరచుగా "వెలుపలికి పిలువబడిన" అనే భావంతో చెప్పబడింది. అయినా, "వెలుపలికి పిలువబడినవారు" అనేది ఆ పదానికి అంత

శ్రేష్ఠమైన నిర్వచనం కాకపోవచ్చు; "కూడిక" (ఎసంబ్లీ) లేక "కాంగ్రిగేషన్" అని దాన్ని శ్రేష్ఠంగా నిర్వచింపవచ్చు.

క్రొత్త నిబంధనలో "సంఘం" అనేది నాల్గు విధాలుగా ఉపయోగించబడింది. అపొ. 19:32, 39, 41ల్లో, పౌరుల కూడిక దాదాపుగా జనుల గుంపును సూచించడానికి వినియోగింపబడింది. దేవుని ప్రజలకు వర్తింపజేసినప్పుడు, అది మూడు విధాలుగా ఉపయోగించబడింది. అది సార్వత్రిక సంఘానికి ఉపయోగింపబడింది – క్రీస్తుచే రక్షింపబడిన దేవుని ప్రజలందరికి అది వర్తిస్తుంది.

> "మరియు నీవు పేతురువు; ఈ బండ మీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవని నేను నీతో చెప్పుచున్నాను" (మత్తయి 16:18).
>
> సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు; ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము, ఆయన ఆదియైయుండి మృతులలోనుండి లేచుటలో ఆదిసంభూతుడాయెను (కొలస్సీ. 1:18).

అది స్థానిక సంఘానికి ఉపయోగించబడింది – ఒక నిర్ణీతమైన స్థలంలో ఉన్న ఒక నిర్ణీత స్థానిక సంఘ సభ్యులుగానున్న దేవుని ప్రజలకు ఉపయోగించబడింది. రోమా 16:16 యిలా అంటుంది: "పవిత్రమైన ముద్దు పెట్టుకొని యొకనికొకడు వందనములు చేయుడి. క్రీస్తు సంఘములన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి" (గలతీ. 1:2; ప్రకటన 1:20; 2:1; వగైరాలు). ఇది స్థానిక సంఘ కూడికకు కూడా ఉపయోగించబడింది – సంఘంగా ఏకంగా కూడివచ్చి సమావేశమైనదాన్ని సూచించడానికి (1 కొరింథీ. 14:19, 23, 26, 28, 35).

## "ప్రాథమిక నిర్వహణ" ఏమి?

అప్పుడు సంఘం యొక్క "ప్రాథమిక నిర్వహణ" ఏమి? అది వ్యక్తిగతమైన క్రైస్తవునికిని క్రీస్తునకును *గల బాంధవ్యం* - సార్వత్రిక సంఘం యొక్క గుణగణాన్ని సూచించే బాంధవ్యం, అయితే స్థానిక సంఘ నిర్వహణకు కూడ అదే ఆధారమైయుంది.

ఆ బాంధవ్యమేమి? (1) క్రీస్తు ద్రాక్షావల్లి; ప్రతి క్రైస్తవుడు తీగెయైయున్నాడు (యోహాను 15:1–11). (2) క్రీస్తు శరీరమునకు శిరస్సై యున్నాడు; క్రైస్తవులు శరీరములోని అవయవములై యున్నారు (1 కొరింథీ. 12:12; ఎఫెసీ. 1:22, 23; కొలస్సీ. 1:18). (3) క్రైస్తవులు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందారు, ఆయన మరణంలోనికి బాప్తిస్మం పొందారు, బాప్తిస్మమందు వారు క్రీస్తును ధరించుకొన్నారు (రోమా. 6:3; గలతీ. 3:27). అప్పుడు క్రీస్తు క్రైస్తవులలో నివసిస్తాడు (కొలస్సీ. 1:27). గనుక క్రైస్తవులు క్రీస్తులో ఉన్నారు (ఎఫెసీ. 1:13). (4) క్రైస్తవులు శిష్యులైయున్నారు (అపొ. 11:26). ఆ విధంగా వారు నేర్చుకొనేవారు, విద్యార్థులు; అది క్రీస్తును వారి గురువుగా చేస్తుంది. (5) (అనేక మంది సభ్యులు లేక క్రైస్తవులతోకూడిన) శరీరాన్ని క్రీస్తు ప్రేమిస్తున్నారు, ఆ శరీరం కొరకు ఆయన మృతినొందారు, శరీరానికి రక్షకుడైయున్నారు, శరీరానికి శిరస్సైయున్నారు, శరీరాన్ని పవిత్రపరచి, పోషించి ఆయన సంరక్షిస్తున్నారు. గనుక ఆ శరీరము క్రీస్తుకు లోబడవలసియున్నది (ఎఫెసీ. 5:23–30). (6) తన రాజ్యమునకు క్రీస్తు రాజై యున్నట్టయితే (యోహాను18:36, 37), అప్పుడు క్రైస్తవులు ఆయనకు విధేయులయ్యేవారు, ఆయన రాజ్య

పొరులైయుంటారు. (7) క్రీస్తు గొర్రెల మంచి కాపరి; మనము ఆయన గొర్రెలం (యోహాను 10:1-18). (8) ఇకను "జీవించునది" వారు కాదు క్రీస్తే తమయందు జీవిస్తున్నట్లు క్రైస్తవులు చెప్పుకోనగును (గలతీ. 2:20), మరియు తమ మట్టుకైతే "బ్రతుకుట క్రీస్తే" (ఫిలిప్పీ. 1:21).

## నాయకత్వం కొరకు గుప్తమైయున్నవేమి?

స్థానిక సంఘం యొక్క నాయకత్వాన్ని ప్రభావితం చేసేలా ప్రాథమిక నిర్వహణలో గుప్తమైయున్నవేవి? మొదటిది, క్రైస్తవులందరికి క్రీస్తుతో సంబంధముంది. తక్కిన క్రైస్తవులకు లభించని సన్నిహితమైన లేక ప్రత్యేకమైన బాంధవ్యం నాయకులకు (అంటే, పెద్దలు, పరిచారకులు, సువార్తికులకు) ఏదీ లేదు. దీనిని ఎరగడం వినయం గలవారై యుండేలా సంఘ నాయకులకు సహాయపడుతుంది. రెండవది, క్రీస్తుతో క్రైస్తవులకు ఉండే బాంధవ్యం కేవలం (1) సంఘ నాయకత్వం లేదా (2) స్థానిక సంఘం మీదనే ఆధారపడియుండదు. క్రీస్తు నొద్దకు క్రైస్తవులు సంఘ నాయకత్వం ద్వారానే రావలసిన అవసరం లేదు. క్రీస్తుతో వారి ద్వారానే సంబంధం కలిగియుండనవసరం లేదు. క్రైస్తవులెల్లరు యాజకులే (1 పేతురు 2:5, 9); అందువలన, సంఘపు నాయకుని మధ్య వ్యక్తిత్వం లేకుండగనే, ప్రతి క్రైస్తవుడు దేవుని సముఖానికి రాగల అవకాశం కలిగియున్నాడు. స్థానిక సంఘంలో యాక్టివ్‌గా క్రైస్తవులు పని చేయవలసినవారై యుండగా, క్రీస్తుతో సంతృప్తికరమైన బాంధవ్యం లేకుండేలా వారిని స్థానిక సంఘము ఆటంకపరచలేదు. ఒక చెడ్డ స్థానిక సంఘంలో ఒక మంచి క్రైస్తవుడు ఉండవచ్చు. సంఘం సమస్యలచేత బాధింపబడిన కొరింథులో నమ్మకమైన క్రైస్తవులున్నారు. సార్దిస్ సంఘం చచ్చినట్లు ప్రభువైన యేసు పలికారు, అయితే "తమ వస్త్రములను అపవిత్ర పరచుకొనని కొందరు సార్దిస్‌లో నీ యొద్ద ఉన్నారు. వారు అర్హులు గనుక తెల్లని వస్త్రములు ధరించుకొని నాతోకూడ సంచరించెదరు" అని ఆయన అన్నారు (ప్రకటన 3:4).

# స్థానిక సంఘం

క్రీస్తుతో వ్యక్తిగతమైన క్రైస్తవ బాంధవ్యం ప్రాథమికమైనది లేక మూలమైనదైనట్లయితే, అప్పుడు దేవుని సంకల్పంలో స్థానిక సంఘానికి ఉన్న స్థానమేమి?

## స్థానిక సంఘం ఎందుకు ఉండాలి?

కొంతమంది మతసంబంధమైన ఉపదేశకులు స్థానిక సంఘానికి ఏ కారణాన్ని చూడరు. ఒక స్థానిక సంఘంలో సభ్యత్వం పెట్టుకోవాలన్న అవసరతను కొందరు క్రైస్తవ వ్యక్తులు చూడకున్నట్టున్నారు, లేదా ఒక దానిలో యాక్టివ్‌గా పాలుపొందనొల్లకున్నారు.

అయినప్పటికిని, క్రైస్తవులుగా వారు "ఒంటరిగా వెళ్లడం" కంటే, క్రైస్తవులకు స్థానిక సంఘమనేది దేవుని సంకల్పంలో ఒక భాగమైయుంది! ఎఫెసీ. 3:8-11 యిలాగంటుంది:

> దేవుడు మన ప్రభువైన క్రీస్తు యేసునందు చేసిన నిత్యసంకల్పము చొప్పున, పరలోకములో ప్రధానులకును అధికారులకును, సంఘము ద్వారా తనయొక్క నానా విధమైన జ్ఞానము ఇప్పుడు తెలియబడవలెనని ఉద్దేశించి, శోధింపశక్యము కాని క్రీస్తు ఐశ్వర్యమును అన్యజనులలో

ప్రకటించుటకును, సమస్తమును సృష్టించిన దేవునియందు పూర్వకాలమునుండి మరుగైయున్న ఆ మర్మమును గూర్చిన యేర్పాటు ఎట్టిదో అందరికిని తేటపరచుటకును, పరిశుద్ధులందరిలో అత్యల్పుడనైన నాకు ఈ కృప అనుగ్రహించెను.

“సంఘంతో నేనెలా మసలుకోగలనో, సంఘం లేకుండా నేనలాగే ఉండగలను” అని ఎవడైనా అన్నట్టయితే, తాను దేవునికంటే తెలివిగలవాడని అతడనుకొంటున్నాడన్న మాట!

స్థానిక సంఘాన్ని దేవుడు తన సంకల్పంలో భాగంగా ఎందుకు చేసికొన్నాడు? సాధారణంగా, ప్రతి క్రైస్తవునితోను క్రీస్తుతోను బాంధవ్యాన్ని పెంచుకునేలా సహాయపడ డానికి, మరియు ఎక్కువ మంది ప్రజలను ఆ బాంధవ్యంలోనికి తెచ్చేలా సహాయపడడానికి.

నిర్దిష్టంగా చెప్పాలంటే, దేవుని సంకల్పంలో స్థానిక సంఘం ఈ క్రింది విధంగా ప్రధాన పాత్ర వహిస్తుంది: (1) క్రైస్తవుడుగా ఉండడానికి, క్రైస్తవుడుగా కొనసాగడానికి, మరియు ఆత్మ సంబంధంగా ఎదగడానికి, ఒక్కడై యుండేదానికంటే, ప్రేమించే అక్కర కలిగియుండే గుంపులో ఉండడం సులభం. (2) క్షేమాభివృద్ధి, సువార్త ప్రకటన, ధర్మకార్యాలు జరిగించడానికి స్థానిక సంఘంలో క్రైస్తవులు ఏకంగా కలిసి చేసేది వ్యక్తులుగా సాధించగలగడం అసాధ్యం. (3) తన పిల్లల గుంపు ఒక్కుంబడిగ ఆరాధించడంలో దేవుడు ప్రత్యేకమైన విధానంలో మహిమపరచబడతాడు.

## స్థానిక సంఘాలు ఒకదానితో ఒకటి ఎలా పొత్తు కలిగి ఉంటాయి?

స్థానిక సంఘాలు ఒక దానితో నొకటి ఎలా పొత్తు కలిగి ఉంటాయి? మొదటిగా, క్రీస్తుయొక్క స్థానిక సంఘాల మధ్య ఐక్యత ఉంటుంది. ఈ ఐక్యత బోధలో ఐక్యతతో ఆరంభమౌతుంది. ప్రభువు సంఘంలోని ప్రతి స్థానిక సంఘం ఏకంగా ఉండడానికి ప్రయాసపడుతుంది: “సహోదరులారా, మీరందరు ఏక భావముతో మాటలాడవలెననియు, మీలో కక్షలు లేక, యేక మనస్సుతోను ఏక తాత్పర్యముతోను, మీరు సన్నద్ధులైయుండ వలెననియు, మన ప్రభువైన యేసు క్రీస్తు పేరట మిమ్మును వేడుకొనుచున్నాను” (1 కొరింథీ. 1:10). సిద్ధాంతంలో ఏకత్వం అభిప్రాయంలో ఏకత్వము కాదనుకో, అభిప్రాయాలు సహోదరత్వంలో వేరైయుంటానికి చాల స్థలముంది. సిద్ధాంతం యొక్క ఐక్యత ఆచరణలో సంపూర్ణమైన ఏకత్వాన్ని డిమాండ్ చేయదు. చేయదగినవాటిని గూర్చిన స్వాతంత్ర్యంలో, ప్రభువు యొక్క యిష్టాన్ని నెరవేర్చాలి అనే విషయంలో స్వంతంగా నిర్ణయాలు తీసికోవచ్చు. అయినా, విశ్వాసంయొక్క అవశ్యకతల విషయంలో ఆయా స్థానిక సంఘాల మధ్య అనంగీకారం ఉండవచ్చునని ఈ ఏకత్వం గుప్తం చేయదు.

ఐక్యత అనేది సిద్ధాంతపరమైన విషయాలపై ఏకీభావానికే పరిమితం కాదు; ప్రేమ యొక్క ఐక్యత కూడా ఉంది, అందులో స్థానిక సంఘాలన్నీ “సహోదరత్వాన్ని” రూపిస్తామని, మరియు ప్రతి క్రైస్తవుడు సహోదరత్వాన్ని ప్రేమించాలని గుర్తించాలి (1 పేతురు 2:17). ఈ ప్రేమయొక్క ఒక పరిణామమేమంటే, స్థానిక సంఘాలు ఒక దానిలో ఒకటి పోటీ పడినట్లు యోచింపకూడదు. మరొకటేమంటే, ప్రతి ఒక్కటి జరిగించే సత్క్రియలలో సాధ్యమైనంతవరకు ఒక దాని నొకటి ప్రోత్సహించుకోవాలి.

రెండవది, స్థానిక సంఘాల మధ్య స్వాతంత్ర్యం నిలిచియుంటుంది. ప్రతి స్థానిక సంఘము యితర ప్రతి స్థానిక సంఘంనుండి స్వతంత్రంగా ఉంటుంది. ఈ భావాన్ని

వ్యక్తపరచడానికి "స్థానిక సంఘపు స్వయం పాలన" అని మనం అంటాం. దీని అర్థమేమంటే, ప్రతి స్థానిక సంఘం దాన్ని పాలించుకొంటుందని. ఏది యెలాగున్నా, "స్వయం పాలన" అనే భావన కొంతవరకు తప్పుదారి పట్టిస్తుంది. వాస్తవంగా, సహోదరత్వమంతా ఎలాగో, ప్రతి క్రైస్తవుడు ఎలాగో, అలాగే ప్రతి స్థానిక సంఘం కూడ, రాజ్యానికి రాజైయున్న క్రీస్తుకు లోబరచుకోవలసి యుంటుంది. క్రీస్తు క్రింద ఉన్న "స్వాతంత్ర్యము," "స్వయం పరిపాలన," లేక "తన్ను పాలించుకొనడం" ఇదే.

స్థానిక సంఘ ప్రతిపత్తికి ప్రతి స్థానిక సంఘం దాని నిర్ణయాలను చేసి తానే చేసికోవలసి యుంటుంది. పెద్ద స్థానిక సంఘాలు చిన్న స్థానిక సంఘాలను పాలించవు, ఏ కాన్ఫెరెన్స్‌గాని, సమావేశంగాని, లేక సంస్థగాని స్థానిక సంఘం మీద తన యిష్టాన్ని రుద్దడానికి వీలులేదు.

స్థానిక సంఘం యొక్క స్వతంత్ర ప్రతిపత్తిని మనం ఎందుకు నమ్ముతున్నాం? దీనికి కనీసం మూడు కారణాలున్నాయి:

(1) పెద్దలయొక్క అధికారాన్ని వారు పనిచేస్తున్న స్థానిక సంఘానికి క్రొత్త నిబంధన పరిమితి చేస్తుంది. పెద్దలకు వ్రాస్తూ పేతురు యిలా అన్నాడు: "మీ మధ్యనున్న దేవుని మందను పై విచారణచేయుచు దానిని కాయుడి ..." (1 పేతురు 5:2; KJV). వారి మధ్యనున్న దానిని తప్ప మరి ఏ యితర మంద మీద పాష్టర్సుగా లేక కాపరులుగా పని చేయడానికి వారికి అధికారమియ్యబడలేదు.

(2) ప్రాంతీయమైన, జాతీయమైన, అంతర్జాతీయ సంస్థలుగాని, లేక సంఘాల కొరకైన సంస్థలున్నట్టు క్రొత్త నిబంధన ఏ ముందు నమూనాను ఉంచలేదు. ఈలాటి సంస్థలు మొదటి శతాబ్దపు సంఘంలో అసలు లేనేలేవు.

(3) ఈ రీజన్ లేఖనాల్లో నుండి తీయక పోయినప్పటికిని, స్థానిక సంఘాలు ఒకదాని కొకటి స్వాతంత్రంగలవై యున్నవనడంలో దైవజ్ఞానం విదితమైయుంది. ఒక స్థానిక సంఘం తప్పు చేసిందంటే, తక్కిన వాటిని అలాగే తప్పక జరిగించేలా చేయదు.

స్థానిక సంఘ ప్రతిపత్తిని కొందరు ఎందుకు నమ్మరు?

అంతర్ సంఘ నిర్వహణలకు అపొ. 15లోని "యెరూషలేము కాన్ఫరెన్సు" ముంగుర్తు సంభవమని కొందరు చూపారు. అయినా, (1) "యెరూషలేము కాన్ఫరెన్సు" ఒకనాటి సంభవమేగాని, అది కొనసాగే కాన్ఫరెన్సు యొక్క ఏర్పాటు కాదు; (2) ఒక సమస్యవచ్చి దానిపై సలహా అవసరమైన సహోదరులచే విన్నవించబడినందున అది జరిగింది; (3) తమకు వారసులు లేని అపొస్తలులు అందున్నారు; (4) ఎగువనుండి దిగువ వరకు యివ్వబడి, "సంఘ చట్ట" తీర్మానంగా ఉపయోగించాలని ఉద్దేశింపబడని ఒక డాక్యుమెంటును అది పంపింది.

అపొస్తలులవలె కొందరు వ్యక్తులు విశాలమైన ఏరియాలోని సంఘాలను ఏలడానికి తమ సహకారులతో కూడ – అపొస్తలులు స్థానిక సంఘాలతో చేసిన పని ముందు మాదిరియని యితరులు ఉపయోగిస్తారు. అపొస్తలులకు ఎలాగైన, ప్రత్యేకమైన యోగ్యతలు, ప్రత్యేకమైన అధికారముంది, మరియు వారికి వారసులు లేరు. వారి "అధికారము" నేడు ఎవనికిని మాదిరియై యుండనేరదు.

"మిషనెరీ సొసైటిని" వినియోగించడంలో విశ్వసించేవారు సాధారణంగా చెప్పేదేమంటే, స్థానిక సంఘం తనంతటతాను పనిచేయడంవలన కొన్ని కార్యాలను జరిగించలేదు గనుక

సంఘముల యొక్క ఆర్గనైజేషన్ అవసరమయ్యింది అని అంటారు. అనేక సార్లు ప్రదర్శింబడినట్లు, మిషనెరీసొసైటీ లేకుండగనే మిషన్ వర్క్ చేయవచ్చు.

మూడవది, *స్థానిక సంఘాల మధ్య సహకారం జరగాలి.* ఆ పనులు ఉపకారం, గాని సువార్త ప్రకటనగాని లేదా క్షేమాభివృద్ధి అనేది కావచ్చు, వాటికి సామర్థ్యము, అవకాశము ఉన్నంతవరకు సత్క్రియలయందు ఒకదాని కొకటి సహకరించుటలో స్థానిక సంఘాలు స్వతంత్రమైనవి, అలాగు చేయవలసియుంటాయి కూడా. ఆయా స్థానిక సంఘాలు స్వతంత్రంగా సంఘ సహకారంలో ప్రవేశించడం లేఖనానుసారమైంది. ఏ స్థానిక సంఘము మరొక దానికి సహాయం చేయునట్లు బలవంత పెట్టబడకూడదనుకో.

## స్థానిక నిర్వహణ

ప్రతి స్థానిక సంఘము తన్ను పాలించుకొనేది అయ్యున్నట్టయితే, స్థానిక సంఘం ఎలా నిర్వహించబడాలి? ఈ అంశంపై క్రొత్త నిబంధన ఏ గైడెన్సును అనుగ్రహిస్తుంది? స్థానిక సంఘంలోని "పదవులు" "పనులు" లేదా "నాయకత్వపు పాత్రలు" అనే వాటిని గూర్చి మాట్లాడడం ద్వారా ఆ కాలంలో స్థానిక సంఘాలు ఎలా నిర్వహింపబడ్డాయో క్రొత్త నిబంధన బయలుపరచుతోంది. అవి దాని నిర్వహణను నిర్ణయించుతుంది.

పెద్దలు స్థానిక సంఘాన్ని నడిపించాలి. క్రొత్త నిబంధన బయలుపరచబడుతున్న కాలంలో, ప్రతి స్థానిక సంఘాన్ని నడిపించడానికిగాను పెద్దలు నియమింపబడ్డారు. అపొ. 14:23 యిలా అంటుంది, "మరియు ప్రతి సంఘములో వారికి పెద్దలను ఏర్పరచి, ఉపవాసముండి, ప్రార్థనచేసి, వారు నమ్మిన ప్రభువునకు వారిని అప్పగించిరి" (తీతు 1:5ను కూడ చూడు). ఈ పెద్దలు పలువిధమైన పేర్లతో పిలువబడ్డారు. సంఘంలో వారు నిర్వహించవలసిన పాత్రను గూర్చి కొంతవరకు వాటిలో ప్రతి యొక్కటి బయలు పరచుతుంది. (గ్రీకు పదం *presbuteros* అనే దానినుండి అపొ. 14:23; అపొ. 20:17; తీతు 1:5;1 పేతురు 5:1) వారు పెద్దలు అంటే పెద్ద వయస్సుగలవారు, ఎక్కువ అనుభవం గలవారు, ఎక్కువ జ్ఞానం గలవారు అని సూచింపబడ్డారు (*episkopos* అనే గ్రీకు పదంనుండి, అపొ. 20:28; ఫిలిప్పీ. 1:1; తీతు 1:7) వారు బిషప్పులు (అధ్యక్షులు) లేక పైవిచారణ చేయువారు. అంటే వారు ఓవర్‌సీర్స్ లేదా సూపరిన్‌టెన్‌డెంట్సు. (*Poimen* అనే గ్రీకు పదంనుండి, అపొ. 20:28; ఎఫెసీ. 4:11; 1 పేతురు 5:2) వారే పాస్టర్లు లేక కాపరులు. అంటే, సంఘం అనే మందపట్ల వారు కాపరులనే భావాన్ని సూచిస్తుంది.

ఈ మూడు పదాలు ఒకే "పదవికి" వర్తిస్తాయనేది విదితమే. ఉదాహరణకు, అపొ. 20:17, 18, ప్రకారం పౌలు ఎఫెసు సంఘ "పెద్దలతో" మాట్లాడుతూ, దేవుని ".... సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండండి" అని అన్నాడు (అపొ. 20:28). "పెద్దలు" "అధ్యక్షులుగా" చేయబడ్డారు (overseers). అధ్యక్షులనే ఈ పదం వేరొక చోట ఏకవచనంలో "Bishop" (అధ్యక్షుడు) అని తర్జుమా చేయబడింది (*episkopos*). అలాగున "పెద్దలే" "అధ్యక్షులు." అంటే బిషప్పులన్న మాట! ఈ "పెద్దలు" లేక "బిషప్పులు" (అధ్యక్షులు) మందను "కాయుడని" ("మేపుడని" KJV) చెప్పబడ్డారు. "పాస్టరు" లేక "కాపరి" అనే దానికి, (*poimen*) అనేది క్రియా పదం. పెద్దలు కాపరులు

(పాస్టర్లు)గా పనిచేయాలి. ఈ విధంగా "పెద్దలు", "బిషప్పులు" (అధ్యక్షులు), "పాస్టర్లు" అనే పదాలన్నీ ఒకే పురుషుల గుంపును సూచిస్తున్నాయ్. (తీతు 1:5, 7; 1 పేతురు 5:1, 2 లను KJV మరియు NRSVల్లో చూడు). క్రీస్తు యొక్క మందను నడిపించడానికి గాను ఈ మనుష్యులకు ప్రత్యేకమైన యోగ్యతలు ఉండాలి. (1 తిమోతి 3; తీతు 1).

*పరిచారకులు సంఘ సేవ చేయాలి.* "పరిచారకుడు" అనే పదం *diakonos* నుండి వచ్చింది. సేవకుడు, సేవచేయువాడు అని దాని అక్షరార్థం. ఒక విధంగా, క్రైస్తవులందరు సేవకులే. ప్రత్యేకంగా సేవ చేయడానికి నియమింపబడిన జనుల గుంపుకు యిది ఎల్లవేళలా వర్తించదు. ఏదియేమైనా, ఫిలిప్పీ. 1:1; 1 తిమోతి 3ల నుండి, ప్రత్యేకమైన అర్థంతో పరిచారకులనే వారు ఉన్నారని తేటబడుతుంది. దీనితోపాటు, అపొ. 6లో ఏర్పరచుకొనబడిన మనుష్యులు బల్లల యొద్ద పరిచర్య చేయుటకు నియమింపబడినందున, వారిని పరిచారకులని కొందరు తలంచారు.

పెద్దలతో ఎలాగో, అలాగే పరిచారకుల యొక్క పని "పదవి" అనే మాటతో వర్తించినట్టు సజ్జస్టు చేయబడింది. వారి పని సేవచేయడమే. "పరిచారకుడు" అనే పేరుతో ఎలాటి అధికారమూ గుప్తం చేయబడలేదు. పరిచారకులను గూర్చి ఈ క్రింది సలహాలను ఆలోచించు:

(1) వారు పెద్దలతో సమానులు కారు, సంఘం యొక్క పనిలో ("ఆత్మ సంబంధమైన") విషయం పెద్దల స్వాధీనంచేయబడింది మరియు ("భౌతిక సంబంధమైనది") పరిచారకుల పరముచేయబడింది.

(2) వారు పెద్దల యొక్క ప్రోగ్రామును ఆమోదించడానికి లేక ఆమోదించకుండడానికి ఏర్పడిన లేక పెద్దలకు సలహాలివ్వడానికి ఏర్పరచబడిన "బోర్డు" కారు. (ఏ క్రైస్తవుడైనా ఏ సలహాలు యివ్వగలడో, అలాటివే వారును యివ్వగలరు.)

(3) వారి యోగ్యతలలో అనేకములు పెద్దలవంటివే అయ్యున్నప్పటికిని, పరిచారకుల్లో నుండి ఆటోమేటిక్‌గా పెద్దలలోనికి జరిగిపోరు.

(4) పరిచర్య చేయని పరిచారకుడు పరిచారకుడుగా పరిగణించబడతాడా అనేది ప్రశ్నగా ఉంటుంది.

(5) "పరిచారకుడు" అనే పేరులో ఏ అధికారమూ గుప్తం చేయబడక పోయినా, పరిచారకుడు లేక సేవకుడు ఒక ప్రత్యేకమైన విధానంలో లేక ఒక ప్రత్యేకమైన పని చేసేలా బాధ్యత అప్పగింపబడవచ్చు. అలా జరిగినప్పుడు, ఆ పనిమీద అతనికి అధికారముంటుంది. ఆ పనిని నిర్వర్తించడానికి గాను అతడు యితరులను నడిపించవచ్చు. అలాటి అధికారమేదైనా యివ్వబడిన అధికారమే. ఆ పని ఎంతవరకు ఉంటుందో అంతవరకు మాత్రమే అది అతనికి ఉంటుంది.

(6) రోమా16:1 ఫీబేను పరిచారకురాలని సూచించింది. "పరిచారకురాలు" అని ఈ వచనంలో ఉన్న పదాన్ని పట్టుకొని, మొదటి శతాబ్దపు సంఘంలో (పరిచారకురాండ్రు) స్త్రీ పరిచారకులు ఉన్నట్టు కొందరు నమ్ముతారు. "కెంక్రెయలో ఉన్న సంఘ పరిచారకురాలగు ఫీబే అను మన సహోదరిని.... గూర్చి మీకు సిఫారసు చేయుచున్నాను" అని ఆ వచనంలో ఉంది. మరికొందరైతే, రోమా16:1లోని పరిచారకురాలనే పదం, ఫిలిప్పీ 1:1లో ఉపయోగించబడినట్టు టెక్నికల్ భావంతో ఉపయోగించబడలేదని అంటారు. కాని సంఘంలోని సభ్యులు ఏ భావంలో సేవ చేసినా, పరిచారకుడనేవాడు "పరిచారకుడే."

*సువార్తికులు, ఉపదేశకులు స్థానిక సంఘంతో పనిచేయాలి.* సంఘ నిర్మాణం కొరకు క్రొత్త నిబంధన యివ్వబడుతున్న కాలంలో సువార్త ప్రకటించడం, ఉపదేశించడమనేది ఆత్మ సంబంధమైన వరములైయున్నట్లు ఎఫెసీ. 4:11–13 సూచిస్తుంది.

క్రొత్త నిబంధనలో ప్రసంగికి ఆయా పేర్లు ఉపయోగించబడ్డాయి. వాటిలో యివి కొన్ని: అతడు ప్రసంగించువాడు లేక ప్రకటించువాడు, *kerux***,** ఒక కేక (1 తిమోతి 2:7; 2 తిమోతి 1:11), మరియు సువార్తికుడు, *euangelistes***,** సువార్త సందేశాన్ని అందించేవాడు (అపొ. 21:8; ఎఫెసీ. 4:11; 2 తిమోతి 4:5). రక్షింపబడని వారికి సువార్త ప్రకటించే దానితో ఈ పేర్లు జతకూడి ఉన్నాయి. సంఘంతో పని చేస్తూ, వాక్యాన్ని ప్రకటించే బాధ్యతకూడ సువార్తికులకు ఉంటుంది. క్రొత్తనిబంధన రుజువులు ఈ వాస్తవాలను రుజువు చేస్తాయి: (1) సువార్త ప్రకటించడమనేది క్రొత్త నిబంధన యివ్వబడుతున్న కాలంలో ప్రత్యేకమైన పనితో లేక ఆత్మ సంబంధమైన వరములతో జతచేయబడింది (ఎఫెసీ. 4:11–13). అది అద్భుతమైన వరము అనడంలో సందేహము లేదు. ఆ వరము నేడు చెమట కార్చడం వలననేగాని, అద్భుతమైన దైవ ప్రేరేపణవలన రాదు. సంఘంలో ప్రతివానికి ఈ వరము లేదు. (2) పలు సంవత్సరాలు సువార్తికుడు ఒకే స్థలంలో నిలిచియుండవచ్చు, లేదా ఎల్లప్పుడు ఆయా స్థలాలకు తిరుగుతూ ఉండవచ్చు. (3) సువార్త ప్రకటించడానికి సువార్తికులు జీతం పుచ్చుకోవచ్చు, పుచ్చుకోవాలి. గనుక వారు సంఘం కొరకు ఫుల్‌టైమ్ పనిచేయవచ్చు. (4) సువార్తికులు సంఘానికి ఉపదేశించాలి, యితరులకు సువార్త ప్రకటించినట్టే. (5) పెద్దలందరు ప్రకటించడంలోను ఉపదేశించడంలోను ప్రయాసపడేవారు కారు (1 తిమోతి 5:17). (6) స్థానిక సంఘంలో చేయడానికి సువార్తికునికి ఒక పని యివ్వబడింది. ఆ పని ఏమి? జవాబు కొరకు, తీతు, తిమోతీలకు వ్రాసిన పత్రికల్లో చూడు.

స్థానిక సంఘపు పనిలో సువార్తికునికి ఒక స్థానముంది. అయినప్పటికీ, క్రొత్త నిబంధన యివ్వబడుతున్న కాలంలో, సంఘముపై సువార్తికునికి ఎట్టి అధికారమునూ లేదు. సువార్తికుని అధికారమనే తలంపు క్రొత్త నిబంధన బోధించదు. సువార్తికునికి అధికారం ఉంది – అయితే అతనికున్న ఒకే ఒక అధికారం దేవుని వాక్యాన్ని అధికారంగా ప్రకటించడం!

"ఉపదేశించుట" అనే దానికి గ్రీకు పదం *didaskalos.* ఉపదేశము ప్రత్యేకమైన వరముగా ఈ పదము పలుమార్లు వినియోగింపబడింది (ఎఫెసీ. 4:11–13; రోమా 12:7; 1 కొరింథీ. 12:29). ఇది కూడా అద్భుతమైన వరమే అయ్యుండవచ్చు. పెద్దలు బోధింప సమర్థులైయుండాలి, మరియు సువార్తికులు ఉపదేశించాలి. ఒక భావంలో, ప్రతి క్రైస్తవుడు కూడ ఉపదేశింపగలవాడై ఉండాలేమో. కొంతమంది ఈ పరిధిలో టేలేంట్ గలవారై యున్నట్టు విధితమే, దేవుని వాక్యాన్ని ఉపదేశింపవలసిన ప్రత్యేకమైన బాధ్యత వారి మీద ఉంటుంది.

రెండు ప్రశ్నలకు యింకా జవాబులు చెప్పవలసియుంది.

*ఆర్గనైజేషన్ ఎందుకు ఉండాలి?* ఎందుకు, మనం ముందుగా చెప్పినదంతా సత్యమై యున్నట్టయితే – అంటే, ప్రతి క్రైస్తవుడు సమానుడై, దేవునితో సమానంగా బాంధవ్యం కలిగినవాడైయుంటే, స్థానిక స్థాయిలో ఏ నాయకత్వపు ఎర్పాటైనా, ఏ ఆర్గనైజేషన్ అయినా ఉండవలసిన అవసరత ఎందుకు వస్తుంది? దానికి సమాధాన మిది: ఏ *గుంపులోనైనా,*

*ఏదో యొక్క విధమైన ఆర్గనైజేషన్ నాయకత్వం వెలుస్తుంది. నాయకత్వమనేది ఉంటుంది!* అవి శ్రేష్ఠమైన నమూనాను దేవుడు మనకు ప్రసాదించాడు – ఆయన ఉద్దేశాలకొరకు, మన మేలుకొరకు – ఆ నాయకత్వాన్ని, ఆ ఆర్గనైజేషన్ను దయచేశాడు.

ఈ విధమైన ఆర్గనైజేషన్ లేకుండ సంఘం ఉండగలదా – ప్రత్యేకించి, పెద్దలు పరిచారకులు లేకుండ? అవును. క్రొత్త నిబంధన యివ్వబడుతున్న దినాల్లో కొంతకాలం వరకు స్థానిక సంఘాలు పెద్దలు లేకుండ ఉన్నాయి గనుక, అలా ఉండడం సాధ్యమేనని మనకు తెలుసు. సాధ్యమైనంత త్వరలో సంపూర్ణంగాను ఆత్మసంబంధంగాను సంఘము ఆర్గనైజ్ చేయబడాలి. అది అలా జరిగించేవరకు తీతు1:5 ప్రకారము ఏదో యొక లోటు (RSV) లేదా "లోపము" (KJV) సంఘమునకు ఉన్నట్టే. "నేను నీ కాజ్ఞాపించిన ప్రకారము నీవు లోపముగా ఉన్నవాటిని దిద్ది, ప్రతి పట్టణములోను పెద్దలను నియమించు నిమిత్తమే నేను క్రేతులో విడిచివచ్చితిని" అని పౌలు అన్నాడు (KJV).

సంఘ నాయకులు తమ్మును తాము ఎలా చూచుకోవాలి? ఎఫెసీ. 4:11–13 ఆ ప్రశ్నకు జవాబిస్తుంది: దేవుని ప్రత్యేకమైన తలాంతులు ప్రసాదింపబడిన సేవకులుగా తమ్మును తాము చూచుకొవాలి – యితర సభ్యులకున్న వాటికంటే శ్రేష్ఠమైనవి కావు, గాని వారికంటే వేరైనవి – ఆ తలాంతులను సంఘానికి సహాయపడేలా వారు ఉపయోగించవలసియుంటారు.

## ముగింపు

ముగింపులో, ప్రభువు సంఘం యొక్క ఆర్గనైజేషన్ కొరకు క్రొత్త నిబంధన ఏర్పాటును అనుసరించేలా విన్నవించుకోనిమ్ము. కొంతమంది ప్రజలకు, సంఘ నిర్వహణ (చర్చ్ ఆర్గనైజేషన్) అనేది స్వల్ప విషయంగా గోచరించవచ్చు, పోలికలో ప్రాముఖ్యముకాని సిద్ధాంతము మరియు ఆచరణయైయుండవచ్చు. అయితే వాస్తవమేమంటే, సంఘ నిర్వహణలోని మార్పు గొప్ప మత భ్రష్టత్వాన్ని వెంట తెచ్చింది. క్రొత్త నిబంధన నిర్వహణయొక్క నమూనాను విడిచిపెట్టి నప్పుడు, సంఘంలో అన్నిరకాలైన మార్పులకు ద్వారం తెరువబడినట్టు కన్పిస్తుంది.

సంఘాన్ని దేవుడు దాని ఆర్గనైజేషన్ స్ట్రక్చర్తో ఏర్పరచినప్పుడు, ఆయన ఏమి చేస్తున్నాడో ఎరిగే చేశాడు. నాయకులు ఆయన గైడ్లైన్సులోపల పనిచేస్తూ, ఆయనను ఆనందింపజేస్తూ, ఆత్మసంబంధంగా మేలు పొందుతారు.

---

Robert McCheyne మరణానంతరం, అతని సామాగ్రిలో తనకు వ్రాయబడిన ఒక ఉత్తరం కన్పించింది. అది క్రీసునొద్దకు అతడు నడిపించిన ఒకనినుండి. తన అనుభవాన్ని గూర్చి మాట్లాడుతూ, ఆ రచయిత బయలుపరచే ఈ ప్రతిపాదనను చేశాడు: "నీ ముఖంలో నేను చూచిన పరిశుద్ధత యొక్క సౌందర్యమే – నీవు తొలిగా చెప్పింది ఏదీ నన్ను క్రైస్తవుడనవ్వగోరేలా చేయలేదు."